సర్కారు బడుల్లో విద్యార్థుల సత్తా

- పది ఫలితాల్లో బాలికలదే పైచేయి
- 'ప్రైవేట్'కు దీటుగా మార్కులు

రాయదుర్గం: సర్కారు బడుల్లో పదో తరగతి విద్యార్థులు సత్తాచాటుకున్నారు. ప్రతి పాఠశాలలోనూ అమ్మాయిలే పై చేయి సాధించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని 80 ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం 3,970 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 2267 మంది పాసయ్యారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యాబోధన సాగించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తూ.. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు అమల్లోకి తీసుకొచ్చారు. దీంతో ఫలితాలు మెరుగవుతున్నాయి. గత ఏడాదితో పోల్చుకుంటే బాగా పుంజుకున్నాయని ప్రధానోపాధ్యాయలు పేర్కొన్నారు. గురుకుల, కేజీబీవీ, జ్యోతిరావ్‌పూలే పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు టాప్ మార్కులు సాధించారు. 585 మార్కులతో ఎం.వెంకటేశులు టౌన్ టాపర్‌గా నిలువగా ఎం.జగదీష్ 583 మార్కులు సాధించాడు. అదే పాఠశాలకు చెందిన టి.సమీరా 573 మార్కులు సాధించింది. అలాగే జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రశాంతి(570), శాంతల(563), స్వాతి(559), రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో బాసిద్ అహ్మద్(558), ప్రశాంత్‌కుమార్(517), బూదూరు రాకేష్(514), బీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో తట్టే సంధ్య(575), గౌతమి(534), శైలజ(513), రాజీవ్‌గాంధీ ఉర్దూ మున్సిపల్ హైస్కూల్‌లో సమీరా(560), సయ్యద్‌సనా(507), సుహానా అంజుమ్(503), ఫైజా అంజుమ్(477), కేజీబీవీలో స్పందన (546), జెరుషా(534), స్వప్నబాయి(485), కళ్లిమఠం మున్సిపల్ హైస్కూల్‌లో ఓంప్రకాష్(541), రాము(520), పవన్(518) ప్రతిభ కనబరిచారు.


ఉత్తమ ఫలితాలు రాబట్టిన రాయదుర్గం కేజీబీవీ

విరిసిన విద్యా కుసుమాలు

కళ్యాణదుర్గం: పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ మార్కులు కనబరిచారు. నియోజకవర్గ వ్యాప్తంగా 59 ప్రభుత్వ హైస్కూళ్లల్లో సుమారు 22 పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. కళ్యాణదుర్గం మండలంలోని నారాయణపురం జెడ్పీ హైస్కూల్‌లో 66.67 శాతం, చాపిరిలో 64.71, దుదరకుంటలో 62.50, మల్లకార్జునపల్లిలో 61.11, గోళ్లలో 60 శాతం చొప్పున ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించాయి. కాగా మండల టాపర్‌గా కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో చదువుతున్న చిన్మయ చాణుక్య అత్యధికంగా 571 మార్కులు సాధించింది. అలాగే కంబదూరు మండలంలో ఏపీఆర్‌ఎస్ నూతిమడుగు పాఠశాల 92.75 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ నూతిమడుగు పాఠశాల 62.3, ఏపీఆర్‌ఎస్ తిమ్మాపురంలో 53.16 శాతం ఫలితాలు సాధించాయి. ఇందులో ఏపీఆర్‌ఎస్ నూతిమడుగు పాఠశాలకు చెందిన బి.కార్తీక్ 573 సాధించాడు. కుందుర్పి మండలంలో ఎనుములదొడ్డి జెడ్పీహెచ్‌ఎస్ 76 శాతం, యర్రగుంట 73.33, ఎంజేపీఆర్ 72.92, బసాపురం 72.73, కేజీబీవీలో 60.61 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా తెనగల్లు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన కె.రక్షిత 587 మార్కులు సాధించింది. అదేవిధంగా శెట్టూరు మండలంలో మాకొడికి 89 శాతం, కనుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 78 శాతం, ఏపీ మోడల్‌లో 79, కేజీబీవీలో 71 శాతం ఉత్తీర్ణత సాధించగా ఏపీ మోడల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని హిమవర్షిణి 575 మార్కులతో సత్తాచాటింది. అదేవిధంగా బ్రహ్మసముద్రం మండలంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌లో 89 శాతం, కోనాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో 76, రాయలప్పదొడ్డిలో 72, వేపులపర్తి జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీలో 71 శాతం ఫలితాలు రాగా ఏపీఎస్‌డబ్ల్యూఎస్ లో చదువుతున్న జి.నిర్మల 576 మార్కులు సాధించింది.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

ఉరవకొండ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలతో విద్యార్థులు రాణించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 500 పైగా మార్కులు 10 మంది విద్యార్థులు సాధించారు. ఎస్.పవన్‌కుమార్ 579 మార్కులు, శశాంక్ 568 అభిరామ్ 555 మార్కులతో సత్తాచాటారు. అలాగే ఉరవకొండ పట్టణంలోని రేణుమాకులపల్లి రహదారి వద్ద ఉన్న బాలయోగి ఎస్సీ గురుకుల పాఠశాలలో 84.8 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 79 మంది పరీక్షలకు హాజరుకాగా 67 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో చరిత 536, రేణుక 521, సౌమ్య 513 మార్కులు సాధించారు.


వెంకటేశులు(585), రాయదుర్గం


ఎం.జగదీష్ (583), రాయదుర్గం


ప్రశాంతి (570), రాయదుర్గం


సమీరా, (560), రాయదుర్గం


తట్టే సంధ్య, (575), రాయదుర్గం


బాసిద్ అహ్మద్(558), రాయదుర్గం


కార్తీక్ (579), కళ్యాణదుర్గం


జె.సుకుమార్(564), కళ్యాణదుర్గం


లిఖిత్ (568), కళ్యాణదుర్గం


హిమవర్ష (575), శెట్టూరు


కె.అక్షయ (564), శెట్టూరు


బి.కార్తీక్ (573), కంబదూరు


పవన్‌కిషోర్(579), ఉరవకొండ


శశాంక్(568), ఉరవకొండ


అభిరామ్(555), ఉరవకొండ

క్లుప్తంగా

జోడు లింగాలకు క్షీరాభిషేకం


పూజలందుకున్న జోడులింగాలు

కూడేరు: మండల కేంద్రంలో ప్రఖ్యాతిగాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం జోడులింగాలకు అర్చకులు మహేష్, శివ విశేష పూజలు చేపట్టారు. క్షీరాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జోడు లింగాలను దర్శించుకున్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

10న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

కళ్యాణదుర్గం: ఈనెల 10న పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ శ్రీధర్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కళ్యాణదుర్గంలో ఐదు సెంటర్లలో పరీక్షను నిర్వహిస్తామన్నారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించబోమన్నారు. హాల్‌టికెట్ రాని విద్యార్థులు రెండు పాస్‌ఫోర్టు సైజ్ ఫోటోలు, పదో తరగతి హాల్ టికెట్, పాలిసెట్ అప్లికేషన్‌తో పాటు రూ.400 పరీక్ష ఫీజు చెల్లించి నేరుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (బోరంపల్లి)లో హాల్‌టికెట్‌ను పొందవచ్చన్నారు.

'స్పందన' అర్జీలపై దృష్టి పెట్టండి


అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి

కళ్యాణదుర్గం: ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై దృష్టి పెట్టాలని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ×స్పందన×లో భాగంగా పలు సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను పరిశీలించి ఆయా విభాగాల అధికారులకు సిఫారసు చేశారు. భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీఓ తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆర్డీఓ స్వీకరించారు.

సాగులో లేని వ్యక్తులకు పట్టాలిచ్చారు


శెట్టూరు జెడ్పీటీసీ మంజునాథ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు వచ్చిన అయ్యగార్లపల్లి, ముచ్చర్లపల్లి రైతులు

అనంతపురం అర్బన్: శోత్రియం భూములను ఏళ్లగా సాగు చేస్తున్న రైతులకు కాకుండా సాగులేని వ్యక్తులకు రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని శెట్టూరు జడ్పీటీసీ మంజునాథ్, అయ్యగార్లపల్లి, ముచ్చర్లపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను కలెక్టర్ గౌతమికి స్పందనలో విన్నవించుకునేందుకు వారు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. అనంతరం వారు కలెక్టర్ గౌతమికి సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది అక్రమాలకు పాల్పడి, అనర్హులకు పట్టాలు ఇచ్చారని. అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పూజారి పాలయ్య, శేఖర్, ఎర్రిస్వామి, నరసింహులు, రాజన్న, షఫీఉల్లా, నాగభూషణం, సంగప్ప, అంజినప్ప, సన్నపుట్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ముమ్మడి శాంతలింగేశ్వర స్వామి ఆరాధన


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బ్రహ్మసముద్రం: మండలంలోని ముప్పలకుంట శాంతలింగేశ్వర స్వామి తపోక్షేత్రంలో మౌనవ్రత మహనీయుడు ముమ్మడి శాంతలింగేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయంలో స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

జగనన్న పాలనలో బంగారు భవిష్యత్


జోగిని కాలనీలో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలోని గుండ్లపల్లి కాలనీ, మాల వీధి, జోగిని కాలనీ, వైసీపల్లి గ్రామాల్లో మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి స్థానిక సమస్యలను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వంద శాతం హామీలు నెరవేర్చి ఆదర్శంగా నిలిచారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడిందన్నారు. అంతకు ముందు జోగిని కాలనీలోని ఆర్డీటీ వ్యవస్థాపకుడు దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి మంత్రి పూమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, సర్పంచ్‌లు పద్మావతమ్మ, చెన్నయ్య, శివ, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీలు భీమేష్, తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, మారెన్న, నరేంద్ర, నాయకులు నూతిమడుగు రామ్మోహన్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మల్లూరి వెంకటేశులు, మాబూసాబ్, ఫయాజ్,దాదు, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గడపగడపకూ..

కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఉదయం 6 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'రెడ్ క్రాస్' సేవలు వెలకట్టలేనివి


ఆల్‌మర్చెంట్ సంఘం సభ్యులను సన్మానిస్తున్న కాపు భారతి

రాయదుర్గం: 'రెడ్ క్రాస్' సేవలు వెలకట్టలేనివని ఆ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్లు, సభ్యులతో కలసి ఆమె కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సంస్థకు లైఫ్ మెంబర్లు, సభ్యులు ఉండేలా లక్ష్యం నిర్దేశించుకున్నామన్నారు. కరోనా సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ఎన్నో సేవలు చేసిందని గుర్తుచేశారు. ముఖ్యంగా రక్తదానంపై ప్రజల్లో చైతన్యం పెరగాలన్నారు. అలాగే కోవిడ్ సమయాన నగదు రూపంగా కాకుండా వస్తురూపంగా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ప్రజలకు సహాయం చేసిన ఆల్‌మర్చెంట్ సభ్యులను ఆమె అనంతపురంలో ఘనంగా సన్మానించి అభినందించారు.

ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి


ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి

కళ్యాణదుర్గం: ప్రతి విద్యార్థీ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం కళ్యాణదుర్గం డివిజన్‌లో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆర్డీఓ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కణేకల్లుమండలం జెక్కలవడికి గ్రామానికి చెందిన గోకుల్ (591), కళ్యాణదుర్గం కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన చిన్మయ చాణక్య (571), ఏపీ మోడల్ పాఠశాలకు చెందిన కె.కార్తీక్ (579) , జ్ఞానభారతి ప్రైవేట్ పాఠశాలకు చెందిన పి.శాంతి (580)ను ఆర్డీఓ సత్కరించి పెన్నులను బహూకరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ పదో తరగతిలో వచ్చిన మార్కులతో సంతోషపడకూడదన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. చదువులో పోటీతత్వాన్ని పెంచుకుని తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయకుమారి, జ్ఞానభారతి విద్యాసంస్థల అధినేత రమేష్‌బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక


అప్పటి గురువులతో పూర్వ విద్యార్థులు

విడపనకల్లు(ఉరవకొండ): ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం 2002-2003 సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడి 20 సంవత్సరాలు తరువాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

కళ్యాణదుర్గం: గర్భస్థ సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటామని డాక్టర్ ప్రత్యూష హెచ్చరించారు. మండలంలోని గోళ్ల గ్రామంలో సోమవారం లింగ నిర్ధారణ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, రక్తపోటు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థలో సభ్యులుగా చేరండి

కళ్యాణదుర్గం: సమాజంలో తోటి వారికి సాయపడే రెడ్‌క్రాస్ సంస్థలో ప్రతిఒక్కరూ సభ్యులుగా చేరాలని డాక్టర్ మాధవి సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి అధ్యక్షతన వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా స్త్రీల వైద్య నిపుణులు, ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, డాక్టర్ సాయి చరణ్ హాజరై మాట్లాడారు. పారా మెడికల్, జంతు శాస్త్ర విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఉపయోగాలపై వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జీఎల్ఎన్ ప్రసాద్, శ్రీదేవి, రుక్మిణి, కాంతారావు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతత


బొమ్మనహాళ్: మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి బాబుప్రసాద్


ఉరవకొండ: మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ అరుణజ్యోతి


శెట్టూరు: పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

బొమ్మనహాళ్/కణేకల్లు/బ్రహ్మసముద్రం/శెట్టూరు/వజ్రకరూరు/విడపనకల్లు: పుస్తకపఠనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గ్రంథాలయ అధికారులు అన్నారు. సోమవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభించారు. విద్యార్థులకు పద్యాలు, కథలు, చిత్రలేఖనం , పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. వక్తలు మాట్లాడుతూ పిల్లలందరూ రోజూ గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. మానసిక ప్రశాంతతకు, సృజనాత్మక నైపుణ్యాల పెంపునకు పుస్తక పఠనం దోహదపడుతుందన్నారు. జూన్ 11వ తేదీ వరకూ వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతొందన్నారు. బొమ్మనహాళ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బాబుప్రసాద్, ఆర్డీటీ సీఈఓ నాగరాజు, టీచర్ బసవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కణేకల్లులో గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి, బ్రహ్మసముద్రంలో ఎర్రిస్వామి వేసవి శిక్షణ శిబరం ప్రారంబించారు. శెట్టూరులో తహసీల్దార్ ఫణికుమార్, గ్రంథాలయ అధికారిణి రజిని, ఎంఈఓ శ్రీధర్, ఏపీఎం సర్దానప్ప సమ్మర్ క్యాంపు పోస్టర్లు విడుదల చేశారు. అలాగే వజ్రకరూరు మండలంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచు మోనాలిసా, గ్రంథాలయ అధికారి మునెమ్మ, వైఎస్సార్‌సీపీ మం డల కార్యదర్శి నల్లబోతులరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విడపనకల్లులో ఎంపీపీ కరణం పుష్పావతి, గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే ఉరవకొండ గ్రంథాలయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచు భీంరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న,సిదార్థ, గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ శాలిని, తదితరులు పాల్గొన్నారు.

పెన్నహోబిలంలో మౌలిక వసతుల పరిశీలన

విడపనకల్లు(ఉరవకొండ): ఉరవకొండ మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల మౌలిక వసతులు కల్పన దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, సచివాలయ సిబ్బందితో కలసి ఆయన పెన్నహోబిలంలో మౌలిక వసతులు ఏర్పాటు కోసం పరిశీలించారు. అలాగే పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పెన్నహోబిలంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ నెల 12 వరకూ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి పీవీ అనికేత్ తెలిపారు. సూపర్‌వైజర్ చౌడప్ప, ఆరోగ్య సహాయకులు నాగరాజు, వరలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విడపనకల్లు: మండల కేంద్రంలోని సచివాలయం -2ను ఎంపీపీ కరణం పుష్పావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మాజీ సర్పంచు భీంరెడ్డి, దేశాయ్ సిదార్థ, పంచాయతీ కార్యదర్శి బాషా తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వజ్రకరూరు: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో తహసీల్దార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులు పడే అవకాశాలు ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించేలా చూడాలని సూచించారు. అలాగే జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు కేశవరెడ్డి, చంద్రశేఖర్, మండల సర్వేయర్ ప్రసాద్, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్రికెట్ కోచింగ్ ప్రారంభం

కణేకల్లు: స్థానిక జెడ్పీహైస్కూల్ క్రీడామైదానంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రికెట్ కోచింగ్ సోమవారం ప్రారంభమైంది. ఆర్డీటీ క్రికెట్ కోచ్, పర్యవేక్షకుడు హరినాథ్‌రెడ్డి క్యాంపును ప్రారంభించారు. వివరాలకు 9985344127, 90552708033 నంబర్లను సంప్రదించాలన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

కణేకల్లు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నీ

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలో మంగళవారం నుంచి నాగలింగేశ్వరస్వామి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు షాషావలి, నాగరాజు సోమవారం తెలిపారు. ఆసక్తి ఉన్న క్రికెట్ జట్లు రూ.1200 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్ల నమోదు చేయించుకోవాలన్నారు. టోర్నమెంట్‌లో విన్నర్ జట్టుకు రూ.60 వేలు, రన్నర్ జట్టుకు రూ.30 వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.15 వేలు అందజేస్తామన్నారు.